రైతులకు రూ.20 వేల సాయం అందించాలి

చాగల్లు : కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతులకు ప్రతి ఏడాదీ రూ.20వేల ఆర్థిక సాయం అందించాలని తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు కోరారు. గత ప్రభుత్వం 4, 5 విడతల ఆర్థిక సాయం అందించలేదన్నారు. సుమారు రూ.9వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కూటమి హామీ మేరకు ఏడాదికి రూ.20వేలు సాయం అందించాలన్నారు. కేంద్ర వరికి పెంచిన మద్దతు ధర రూ117 ఏ మూలకూ రాదన్నారు. కామన్ రకం క్వింటాల్‌కి రూ.2,800 చేయాలన్నారు. ఎ-గ్రేడ్ క్వింటాల్‌కు రూ.3వేలు చేయాలని డిమాండ్ చేశారు. రబీ ధాన్యం బకాయిలు ఉమ్మడి జిల్లాకు సుమారు రూ.508 కోట్లు పైనే పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని విడుదల చేయాలని కోరారు. రైతు సంఘం మండల అధ్యక్షుడు కంకటాల బుద్ధుడు మాట్లాడుతూ ఈదురుగాలులకు అరటి తోటలు పడిపోయాయని, వారికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

రేషన్...పరేషాన్

మొక్కుబడిగా మారిన ప్రజాపంపిణీ వ్యవస్థ
భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు
కొనలేక ఇబ్బంది పడుతున్న పేదలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డిపోల ద్వారా అందిస్తున్న నిత్యావసరాలు తమకు ఏ మాత్రం ఊరట నివ్వటం లేదని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం బియ్యం, పంచదార అందజేసి మొక్కుబడిగా పాలక ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్నాయనే విమర్శలు వస్తున్నాయి. కిరాణా షాపుకెళ్లి ఏ సరుకు ముట్టుకున్నా ధరలు భగ్గుమంటున్నాయి. దీంతో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు సరుకులు కొనేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఓ వైపు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం, మరోపైపు వంటింటి సామాన్ల ధరలు ఆకాశాన్ని తాకడంతో సామాన్య ప్రజలు పస్తులుండే దుస్థితి నెలకొంది. ఉమ్మడి రాష్ట్రంలో రేషన్ డిపోల ద్వారా 11 రకాల నిత్యావసరాలను పాలక ప్రభుత్వాలు అందించేవి. గత ప్రభుత్వం బియ్యం, పంచదారకే పరిమితం అయ్యింది. నూతన ప్రభుత్వం సైతం ఈ మూడు రకాలే పంపిణీ చేసేందుక సమాయత్తం అవుతోంది. అయితే ప్రతి నెలా పదో తేదీ దాటిన తర్వాత అత్యధిక మందికి డీలర్లు బియ్యం మాత్రమే అందిస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. ఈ విమర్శలను అధిగమపించి రేషన్ డిపోల 11 రకాలనిత్యావసరాలు అందించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

నాడు 11 రకాల నిత్యావసరాలు అందజేత

రోజు వారీ జీవితంలో బియ్యంతో పాటు పప్పు, గోధుమ పిండి, పసుపు, కారంపొడి, చింతపండు, వంటనూనె వంటివి కూడా నిత్యావసర వస్తువులే. గతంలో బియ్యంతో పాటు గోధుమలు, నూనె, చింతపండు, పప్పులు, పంచదార, ఉప్పు, పసుపు, కారంపొడి, కిరోసిన్ వంటి తొమ్మిది సరుకులను రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు. కాని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం పాత విధానానికి స్వస్తి పలికింది. కిలో చక్కెర ధర బయట మార్కెట్‌లో రూ.40 పలుకుతోంది. పామాయిల్ లీటరు రూ.160కి చేరింది. సన్‌ఫ్లవర్ ఆయిల్ అయితే రూ.180 పలుకుతోంది. గోధుమ పిండి రూ.67, కంది పప్పు రూ.130, చింతపండు రూ.120,ఉప్పు కిలో ప్యాకెట్ రూ.15 పలుకుతోంది. ఇలా అన్ని రకాల నిత్యావసరాల ధరలు పెరగడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారం పడుతోంది. ప్రభుత్వమే చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తే పేద ప్రజలకు కొంతమేలు జరిగే అవకాశం ఉంటుందనే ఆశాభావం కార్డుదారులలో వ్యక్తమవుతోంది. అదేవిధంగాపెరిగిన ధరలకు కళ్లెం వేయాలనే డిమాండ్ ముందుకొస్తుంది.

జిల్లాలో 3 లక్షల రేషన్ కార్డులు

జిల్లాలోని 3 లక్షల రేషన్ కార్డులున్నట్లు సమాచారం. తెల్ల రేషన్ కార్డులు,అంత్యోదయ కార్డులు, అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా కుటుంబ సభ్యుల జాబితా (కార్డులో) ఆధారంగా ఒకొక్క వ్యక్తికి 5 కేజీల చొప్పున బియ్యం పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ జరుగుతోంది. కరోనా వ్యాపించి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనటంతో ప్రభుత్వం ఉచితంగా రేషన్ సరుకులు అందజేయాలనే డిమాండ్ ముందుకొచ్చిన విషయం విధితమే. ఈక్రమంలో కొన్ని నెలలపాటు కేంద్ర ప్రభుత్వం మరో ఐదు కిలోలు అదనంగా కలిపి ఒక వ్యక్తికి 10కేజీల చొప్పున పంపిణీ చేసింది. ఆచరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపం కారణంగా కొన్ని నెలలు పంపిణీ నోచుకోలేదు. ప్రస్తుతం ఉచిత బియ్యం పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారు.ప్రతి నెలా చక్కెర, కందిపప్పు వంటివి పదో తేదీ దాటిన తర్వాత స్టాకు లేవంటూ పంపిణీ సిబ్బంది తేల్చిచెబుతున్నారు. ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

రేషన్ సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులు

నిత్యావసరాలు కొనలేని పరిస్థితి

నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు సరుకులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా అన్ని సరుకులు అందించాలి. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరుకులు ఆకాశాన్నంటు తున్నాయి. వాటిని పేద ప్రజలు కొనలేకపోతున్నారు. అన్ని నిత్యావసర సరుకులు సబ్సిడీపై అందించాలి. నిత్యావసర సరుకులు పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. ధరలను నియంత్రించాలి.

- కె.శివ, సాంబశివరావు పేట, రాజమహేంద్రవరం

11 రకాల సరుకులు పంపిణీ చేయాలి

రేషన్ దుకాణాలలో 11 రకాల నిత్యావసర సరుకులను సరఫరా చేయాలి. పదో తేదీ దాటితే కందిపప్పు, చక్కెర స్టాకు లేవని చెబుతున్నారు. మార్కెట్లలో ఏ వస్తువు కొన్నా.. ధరలు భగ్గుమంటున్నాయి. రూ.వెయ్యి పెట్టినా కేజీ చొప్పున కనీసం 10 రకాలు కూడా రావట్లేదు. ధరలు తగ్గిస్తేనే పేద, మధ్య తరగతి ప్రజలకు కాస్త ఉపశమనం కలుగుతుంది. ప్రజాప్రతినిధులు పేదల గురించి ఆలోచించాలి.

- వి.మల్లేశ్వరి, సీతంపేట రాజమహేంద్రవరం

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

'నీట్'ను మళ్లీ నిర్వహించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.భాస్కర్, ఎన్.రాజా మాట్లాడారు. నీట్ పరీక్ష సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయన్నారు. కేంద్రంలో ఎన్‌డిఎ సర్కారు దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకునే వరకూ స్పందించలేదని విమర్శించారు. అక్రమాలు జరిగినట్టు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ అంగీకరించారన్నారు. కాని కుంభకోణంపై విచారణ జరిపిస్తామని, విద్యార్థులకు న్యాయం చేస్తామని మాత్రం చెప్పలేదన్నారు. నీట్‌లో అక్రమాలు సాధారణంగా చోటుచేసుకున్న చిన్న తప్పులు అన్నట్టు చూస్తున్నారన్నారు. ఈ కుంభకోణాన్ని తుంగలో తొక్కేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. బిజెపి, దాని మిత్ర పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఈ కుంభకోణం జరిగిందన్నారు. 67 మంది అభ్యర్థులకు 720 మార్కులొచ్చాయని, వారిలో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు ఉన్నారని తెలిపారు. వారి ఒఎంఆర్ షీట్లలో ఒకలా స్కోరింగ్ కార్డుల్లో మరొక విధంగా మార్కులొచ్చాయని తెలిపారు. నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపిస్తే మరెన్నో అక్రమాలు వెలుగు చూస్తాయన్నారు. నీట్‌ను గతంలోనే చాలా రాష్ట్రాలు వ్యతిరేకించినా కేంద్రం మొండిగా ముందుకెళ్లిందన్నారు. తక్షణమే నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీం, లేదా హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాంబాబు, సహాయక కార్యదర్శి కె.జ్యోతిర్మయి, రాజమండ్రి సిటీ నాయకులు దుర్గ, అచ్చారావు, వైష్ణవి, హంసిక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం వద్ద రైతుల నిరసన

ప్రజాశక్తి - చాగల్లు

వ్యవసాయ మోటార్లకు ఉదయం 5 గంటల నుంచి విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ కార్యాలయం వద్ద రైతులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రస్తుతం వర్షాలు పడటంతో సార్వా పనులు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా దమ్ములు చేపట్టాలంటే నీటి అవసరం చాలా ఉందన్నారు. ఉదయం 5 గంటల నుంచి విద్యుత్‌ను సరఫరా చేస్తే దమ్ములకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యుత్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చాగల్లు, నేలటూరు రైతులు, తాలూరి శ్రీనివాసు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

అందుబాటులో ఉన్న యంత్రాల ద్వారా పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపర్చాలని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రూ.35 లక్షలతో కొనుగోలు చేసిన జెసిబిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. శానిటేషన్ అధికారులు, సిబ్బంది పారిశుధ్యంపై మరింత శ్రద్ధ వహించాలన్నారు ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవన రత్నకుమారి, మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని, ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

పుల్లా కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- కడియం

ఇటీవల మృతి చెందిన కడియపులంక మాజీ సర్పంచ్ పుల్లా మాణిక్యం(96) కుటుంబాన్ని గురువారం పలువురు పరామర్శించారు. మాణిక్యం కుమారులు మాజీ సర్పంచ్ పుల్లా రామారావు, సత్యనారాయణ, సుబ్బరామయ్య కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. మాణిక్యం చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాధవరాయుడు పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, టిడిపి మండల అధ్యక్షులు వెలుగుబంటి నాని, వైసిపి నాయకులు తాడాల చక్రవర్తి, మాజీ సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్, ముద్రగడప్రసాద్, ఎంపిటిసి సభ్యులు నాగిరెడ్డి రామకష్ణ, గొల్లపల్లి శ్రీను, ఉపసర్పంచ్ పాతూరి రాజేష్, ఆయుర్వేద వైద్యులు శెట్టి సత్యనారాయణ తదితరులున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఆర్థిక అక్షరాస్యతపై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్‌కె.మహన అన్నారు. స్థానిక షెల్టన్ హోటల్‌లో ఆర్థిక అక్షరాస్యతపై స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్‌బిఐ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి మహిళా ఆర్థిక అక్షరాస్యత విషయంలో కనీస అవగాహన కలిగి ఉండటం ద్వారా సమాజం చైతన్యవంతం అవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తున్నాయన్నారు. డిఆర్‌డిఎ పీడీ మూర్తి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లో మహిళలు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలని, తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు రుణాలను సకాలంలో చెల్లించి ప్రభుత్వాలు అందచేసే ప్రోత్సహాలు పొందాలని సూచించారు. ఆర్‌బిఐ ఎజిఎం పూర్ణిమ మాట్లాడుతూ నేడు సైబర్ నేరాల బారిన పడి డబ్బులు నష్టపోతున్నారన్నారు. నిరక్షరాస్యులే కాకుండా విద్యావంతులు, ఉన్నత ఉద్యోగాలు చేసే వారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారన్నారు. ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు ఖాతాలకు, ఎటిఎంలకు సంబంధించిన పిన్ నెంబర్, ఫోన్‌కు వచ్చే ఓటిపిలను ఎవరికీ చెప్పరాదన్నారు. ఆర్థిక అక్షరాస్యత విషయంలో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండడం వల్ల ఇలాంటి మోసాల నుంచి బయటపడొచ్చన్నారు. ఆధార్ నెంబర్‌ను ఎవరికీ షేర్ చేయరాదన్నారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అందజేసే రుణాలు, విధివిధానాలను ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్‌విఎస్.మూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ అధికారులు, స్వయం సహాయక సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ మహన

ప్లంబింగ్‌లో శిక్షణ పొందిన ఖైదీలకు సర్టిఫికెట్లు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కేంద్ర కారాగారంలో ప్లంబింగ్‌లో శిక్షణ పొందిన ఖైదీలకు గురువారం ధ్రువీకరణ పత్రాలను అందించారు. రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో ప్లంబింగ్ కోర్సును నేషనల్ అకాడమిక్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ అందించింది. 36 మంది రిమాండ్ ఖైదీలకు ఈ ఏడాది మే 3 నుంచి జూన్ 20వరకూ 49 రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించిందని పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్ తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్‌లు జె.ఆనంద్‌కుమార్, ఎన్ఎన్.మహేష్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ అందించారు. ప్లంబింగ్ విద్యను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని రాహుల్ ఖైదీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.రాజకుమార్, బి.రత్నరాజు, జైలర్లు ఆర్.శ్రీనివాసులు, కె.దుర్గరమేష్, కెవి.రామారావు, సిహెచ్.రమేష్, డిప్యూటీ జైలర్లు, ఇతర సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన రిమాండ్ ఖైదీలతో జైలు అధికారులు

'తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు' పుస్తకం ఆవిష్కరణ

రాజానగరం : 'తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు 1952 - 2022' పుస్తకాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1952లో ఎన్నికలు ప్రారంభమైన నాటి నుంచి 2022 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద జిల్లాగా పేరొందిన తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలను విశ్వవిద్యాలయ రాజనీతిశాస్త్ర విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ బివివి.బాలకృష్ణ దీనిని రచించారన్నారు. నన్నయ భారతి ద్వారా ఈ పుస్తకాన్ని ప్రచురించారన్నారు. ప్రతులు కావాల్సిన వారు నన్నయ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. గత చరిత్రను, ఒకనాటి సంఘటనలను విస్మరించకుండా రాబోయే సమాజానికి అక్షరబద్ధం చేసి ఇవ్వగలిగితే చరిత్రలోని లోటుపాట్లు నేటి సమాజానికి మార్గదర్శక మవుతాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ 70 ఏళ్ల పైబడిన రాజకీయ చరిత్ర 'తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు' పుస్తకమన్నారు. దీనిని అక్షరబద్ధం చేసి పరిశోధకులకు మహోపకారంగా నిలిచిన రచయిత బాలకష్ణ, సహాయకులు నన్నయ భారతి కో-ఆర్డినేటర్ డాక్టర్ తలారి వాసును అభినందించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ పి.విజయనిర్మల, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్స్‌ను అందించాలి : డిఎస్ఇఒ

రాజమహేంద్రవరం : పాఠశాలకు చేరిన స్టూడెంట్ కిట్స్‌ను వెంటనే విద్యార్థులకు అందించాలని జిల్లా పాఠశాల విద్యా శాఖాధికారి కె.వాసుదేవరావు ఉపాధ్యాయులకు సూచించారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. స్టూడెంట్ కిట్స్‌ను పరిశీలించారు.. పాఠ్యపుస్తకాలు వచ్చినవి వచ్చినట్టుగా విద్యార్థులకు అందించామని హెచ్ఎం రత్నకళ ఆయనకు తెలిపారు. డిఎస్ఇఒ మాట్లాడుతూ స్టూడెంట్ కిట్స్ కూడా త్వరగా రెడీ చేసి పంపిణీ చేయాలని ఆదేశించారు. అనంతరం తరగతులు పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఏరోజు పాఠాలు ఆరోజు చదువుకోవాలని, తద్వారా పరీక్షల్లో ఒత్తిడి ఉండదన్నారు. యూ డైస్‌లో ప్రోగ్రెషన్ మాడ్యూల్‌ని వెంటనే పూర్తి చేయాలని హెచ్ఎంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా సిఎంఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి కన్నబాబుకు సన్మానం

గోకవరం : గోకవరం టిడిపి క్లస్టర్-1 ఇన్‌ఛార్జి కన్నబాబును ఆ పార్టీ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. కృష్ణునిపాలెంలోని ఆయన స్వగృహంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కన్నబాబును భారీ గజమాల, పుష్పగుచ్ఛంతో అందించి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలను చేపట్టినప్పటి నుంచి టిడిపి బలోపేతానికి కన్నబాబు ఎనలేని కృషి చేశారన్నారు. టిడిపి విజయంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూతో కార్యకర్తలను నిత్యం సమన్వయం చేస్తూ పార్టీ విధివిధానాల్లో ముఖ్య పాత్ర పోషించారన్నారు. ప్రతి కార్యకర్తకు గుర్తింపు వచ్చే విధంగా అందర్నీ కలుపుకుపోవడం కన్నబాబు గొప్పతనమన్నారు. రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి : ఎంఎల్ఎ ముప్పిడి

తాళ్లపూడి : కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలకు మేలు జరుగుతుందని కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని గజ్జరం గ్రామంలో కూటమి విజయోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ కేక్ కట్ చేశారు. నాయకులు ముప్పిడిని సత్కరించారు. గ్రామానికి చెందిన టిడిపి యువకులు మడిచర్ల శ్రీనివాస్ పెదవేగి బాలాజీ కోరిక మేరకు సీనియర్ నాయకులు కొర్లపాటి దత్తుడు మద్దుకూరి పెద్దబ్బులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంతమణి రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, విక్రమాదిత్య యువసేన, యువగళం జిల్లా నాయకులు కాకర్ల సత్యేంద్ర, కొటారి వెంకట్రావు, కైగాల శ్రీను, గన్నిన సత్తిబాబు, డి.శేషు, కాకర్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా రెవెన్యూ దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో గురువారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ రెవెన్యూ ఉద్యోగులను సత్కరించారు. **రాజమహేంద్రవరం రూరల్** కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం తొలి రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. జెసి తేజ్‌భరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి రెవిన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ ఏర్పాటు చేసిన రోజును పురస్కరించుకుని ప్రతీ ఏడాది జూన్ 20 రెవిన్యూ దినోత్సవం నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సమాజ సేవలో పాల్గొనే అవకాశం ఒక్క రెవెన్యూ శాఖకు మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. డిఆర్ఒ జి.నరసింహులు మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో రెవన్యూ శాఖలోకి వచ్చానన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిఆర్ఒ ఎం.జితేంద్ర, రిటైర్డ్ పరిపాలన అధికారి కె.శ్రీనివాసరావు, రిటైర్డ్ తహశీల్దార్లు ఎంఆర్‌కె.గణేశ్వరరావు, సివి.సూర్యనారాయణ, కె.చంద్రశేఖర్ తదితరులను ఘనంగా సన్మానించారు. పలువురు రెవెన్యూ ఉద్యోగులకు జెసి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కెఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.కృష్ణనాయక్, రిటైర్డ్ డిఆర్ఒ ఎం.జితేంద్ర, కె.శ్రీనివాస్‌రావు, రిటైర్డ్ తహశీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది, యూనియన్ నాయకులు బాపిరాజు తదితరులు హాజరయ్యారు. **తాళ్లపూడిలో** తహశీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెవెన్యూ డేను నిర్వహించారు. రెవెన్యూ శాఖ భూమిశిస్తు ఆధారంగా ఏర్పడిందని అనంతరం విభజన జరిగి వేరువేరు శాఖలుగా రూపాంతరం చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా జోడాల వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిటి భారతి, సీనియర్ అసిస్టెంట్ సీతారామరాజు, సిబ్బంది పాల్గొన్నారు. **ఉండ్రాజవరంలో** నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ కె.నవీన్‌కుమార్ పాల్గొన్నారు. విశ్రాంత విఆర్ఒ బొద్దుల బంగారయ్యకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పాలనలో మరింత పారదర్శకత కోసం రైతులు, ప్రజలు, రెవెన్యూ ఉద్యోగుల నుంచి సూచనలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం మండల జెఎసి అధ్యక్షులు వీరమల్ల బాలాజీ, బూరుగుపల్లి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ, విఆర్ఒలు, విఆర్ఎలు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **చాగల్లు** మండలం డిప్యూటీ తహశీల్దార్ నిరంజన్, విఆర్ఒ జె.శేషు రెవెన్యూ దినోత్సవం సందర్భంగా జెసి నుంచి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి గ్రామ రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. **కడియం** మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిగా తహశీల్దార్ బి.రామాదేవి హాజరై మాట్లడారు. రెవెన్యూ అనేది పరిపాలనలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థని అన్నారు. ఈ సందర్భంగా మండలంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న విఆర్ఎలు కడియంకు చెందిన కె.సూరిబాబు, వేమగిరికి చెందిన ఎం.కొండలరావులను సన్మానించారు. అలాగే కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ రెవెన్యూ అధికారిగా తహశీల్దార్ రమాదేవి జెసి నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. **కొవ్వూరు రూరల్** జాతీయ రెవెన్యూ దినోత్సవాన్ని కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అసితోష్ శ్రీవాత్సవ, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. **గోపాలపురం** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వనజాక్షి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో...

తాళ్లపూడిలో...

కలెక్టరేట్‌లో సీనియర్ రెవెన్యూ అధికారులను సత్కరిస్తున్న జెసి

నేరాలు ఘోరాలు

రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ

ప్రజాశక్తి - శంఖవరం

శంఖవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మండపం గ్రామంలో 25 కెవి రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ కుమార్‌రాజా తెలిపారు. వీటి విలువ సుమారు 5 లక్షల వరకు ఉంటుందని, ఈ సంఘటనపై అన్నవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎఇ ప్రజాశక్తి తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మనస్తాపానికి గురై పురుగు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వెలిచేరు గ్రామ యువజి పాలెనికి చెందిన బొల్లం వెంకన్న (47) కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల కాలంలో మద్యానికి బానిసయ్యాడు. దీంతో మనస్తాపానికి గురై వెంకన్న బుధవారం రాత్రి పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతన్ని హుటాహుటిన రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. వెంకన్నకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

అంగన్‌వాడిలో ఘనంగా గ్రాడ్యూయేషన్ డే

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వేట్లపాలెం గ్రామంలో మూలపేట, కందపేట, దుర్గానగర్ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 5 ఏళ్లు నిండిన పిల్లలకు గ్రాడ్యూయేషన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తొలుత 3 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో విద్యాభ్యాసం చేసిన అయిదేళ్లు నిండిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులతో స్థానికంగా ఉన్న వీధుల్లో అవగాహన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఎస్‌కె ఫాతిమా బిబి, పి.కనకతులసి, ఎ.సత్యగౌరీ పాల్గొన్నారు.

27న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

శ్రీ శారద రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని పెదబ్రహ్మదేవం గ్రామంలో కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఈ నెల 27 ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 27వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఈ శిబిరం జరుగుతుందని వెల్లడించారు. ఈ శిబిరంలో పెదబ్రహ్మదేవంతోపాటు, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848374745, 9000376666 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో సేవా సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథం, టివివి.సత్యనారాయణ, నువ్వుల వెంకట్రాజు, సూర్యచంద్రరావు, బాబ్జి, టి.సాంబశివరావు, తెలుగుంట్ల నరసింహారావు పాల్గొన్నారు.

స్టూడెంట్స్ కిట్స్ పంపిణీపై టిడిపి అలక

ప్రజాశక్తి - తాళ్లరేవు

హైస్కూల్లో గురువారం జరిగిన స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు అలక వహించారు. తమకు వేదికపై సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని సభ నుంచి మధ్యలో బయటికి వెళ్లిపోయారు. తాళ్లరేవు హైస్కూల్లో హెచ్‌ఎం జొన్నాడ ఆశాలత అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ సభ జరిగింది. సభా నిర్వాహణను ఎంఇఒ-2 ఉమకు బాధ్యత అప్పగించారు. దీంతో తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని, తమకు తగిన ప్రాధాన్యత కల్పించలేదని కొందరు నాయకులు సభ నుంచి వెళ్లిపోయారు.

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చాలి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రయివేటు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచాలని డిఇఒ పి.రమేష్ ఆదేశించారు. గురువారం కాజులూరు జడ్‌పి పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించాఉరు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థుల బోధన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు .అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మారుతున్న విద్యా విధానాలపై వారికి అవగాహన కల్పించాలని స్కూల్ హెచ్‌ఎం పంపన కృష్ణమూర్తితోపాటు, ఉపాధ్యాయులకు సూచించారు.

ఖరీఫ్ సీజన్‌కు తగిన ప్రణాళిక : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

సక్రమమైన కార్యాచరణ ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ -2024కు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో ఖరీఫ్ సీజన్-2024కు సన్నద్ధతపై వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024- ఖరీఫ్ సీజన్లో సుమారుగా 97,543 హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, చెరుకు పంటలను సాగు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా సక్రమమైన కార్యాచరణ ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ సాగుకు సన్నద్ధం కావాలని ఆయన స్పష్టం చేశారు. వివిధ సొసైటీలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రాముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీపై పంపిణీ చేస్తున్న విత్తనాల వివరాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మార్కెట్లలో రైతులకు అమ్ముతున్న విత్తనాలు, ఎరువుల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షలు నిర్వహించి, వారంరోజుల్లో వివరాలు సమర్పించాలని ఆయన తెలిపారు. కౌలు రైతు ధ్రువీకరణ పత్రాల (సిసిఆర్‌సి) కు సంబంధించి ఈ సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా కౌలు కార్డులు మంజూరు చేయాలన్నారు. తొలుత జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యకలాపాలు, ఖరీఫ్-2024కు సిద్ధం చేసిన కార్యాచరణ ప్రణాళికను వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, కరప, తుని, జగ్గంపేట అదనపు వ్యవసాయ అధికారులు, వివిధ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

ముద్రగడ పేరు మార్పు గెజిట్‌పై హల్‌చల్

అధికారికంగా ప్రకటించని పద్మనాభం

ప్రజాశక్తి - కిర్లంపూడి

మాజీ మంత్రి వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం పేరు మార్పుపై గెజిట్ విడుదల అయినట్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. ఎన్నికలకు ముందు వైసిపిలో చేరిన ముద్రగడ పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఓడించకపోతే తన పేరును ముద్రగడ పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని సవాల్ చేశారు. జరిగిన ఎన్నికల్లో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ అధిక మెజారిటీతో గెలవడంతో ఎన్నికల అనంతరం ముద్రగడ చేసిన సవాల్‌కు కట్టుబడి ఉన్నానని, తన పేరు మార్పు కోసం గెజిట్‌కు దరఖాస్తు చేసుకుంటున్నానని ప్రకటించారు. ప్రస్తుతం ముద్రగడ గెజిట్ కోసం చేసుకున్న దరఖాస్తు ఆమోదం పొంది పేరు మార్చుకున్నట్లు ఆ గెజిట్ విడుదలైనట్టు ఒక గెజిట్ నోట్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. ఒకవేళ ఆ గెజిట్ నోట్ వాస్తవం అయినప్పటికీ ముద్రగడ మాత్రం ఏటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ముద్రగడ అనుచరులు తెలియజేసిన సమాచారం మేరకు నేడో, రేపో ముద్రగడ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి గెజిట్‌పై వివరాలు తెలియజేస్తారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

శ్రీ ప్రకాష్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

యోగా చేస్తున్న చిన్నారులు

స్థానిక రామారావు పేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. కాకినాడ ఈషా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో ప్రొఫెసర్ సంతానం మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థులు యోగాభ్యాసం చేయడం వల్ల వారి మానసిక, శారీరక ఆరోగ్య దృఢత్వం పెరుగుతుందన్నారు. శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కె.సూర్యనారాయణ సూర్య నమస్కారాల గొప్పతనం గురించి వివరించారు. సూర్య నమస్కారాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతుల వారీగా అర్హతా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది పైడిపల్లి సూర్యనారాయణ మూర్తి, ప్రసాద్, ఈసా ఫౌండేషన్ వాలంటీర్లు, పాఠశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూటమితో ప్రజలకు సుపరిపాలన

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం ఏర్పాటు ద్వారా ప్రజలకు సుపరిపాలన లభిస్తుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి అన్నారు. సామర్లకోట పట్టణంలోని 29వ వార్డులో గురువారం పల్లెల సాయిలక్ష్మి ఆధ్వర్యంలో శిరిడి సాయిబాబాకు 108 కొబ్బరికాయలతో మొక్కులను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ప్రజలు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ప్రజలకు నిరంతరం ప్రభుత్వ సేవలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు లభించేలా కృషి చేస్తానని తెలిపారు. రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి రాజధానిగా తీర్చి దిద్దడంతోపాటు, సంక్షేమం, అభివృద్ధిని అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే కార్యాచరణ పూర్తి చేశారన్నారు. నియోజకవర్గంలో అవినీతి మచ్చ లేని నాయకుడు మూడోసారి నిమ్మకాయల చినరాజప్ప విజయం సాధించ డంతో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా సాగనున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిట్టా జానకిరామారావు, మంచెం సాయి, సరోజ వాసు, పెంకే వెంకట లక్ష్మి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు రామస్వామి

పేరవరంలో ఉచిత నేత్ర శిబిరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని పేరవరం గ్రామంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. తిరుమాలి గ్రామ మిరాకిల్ మినిస్ట్రీస్ మరియు వెల్ఫేర్ అసోసియేషన్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏ శిబిరంలో జగ్గంపేట రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ నేత్ర వైద్యశాల డాక్టర్ నాగరాజు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. 20 మందిని ఐఒఎల్ ఆపరేషన్ నిమిత్తం కాకినాడ ఆసుపత్రికి తరలించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో పలివేల ప్రవీణ్, వేమగిరి సత్యానందం, మల్లారపు అబ్రహం, తాతపూడి సురేష్, వేమగిరి రాజబ్బాయి, గుడాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ చినరాజప్పను సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

జిఒ నెంబర్ 117 రద్దుకు వినతి

ప్రజాశక్తి - సామర్లకోట

జిఒ నెంబర్ 117ను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌టియు నాయకులు ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్పను కోరారు. గురువారం మండలంలోని అచ్చంపేటలో ఉన్న ఎంఎల్‌ఎ నివాసానికి ఎస్‌టియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. జిఒ నెంబర్ 117ను రద్దు చేయడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే అమ్మకు వందనం పథకాన్ని అమలు చేయాలని, ప్రాథమిక విద్యను మాతృభాషలో, సెకండరీ విద్యను తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎంఎల్‌ఎ చినరాజప్ప సానుకూలంగా స్పందించి సమస్యలను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోర్త శ్రీనివాస్, కాశి విశ్వనాథ్, జిల్లా నాయకులు అర్జున్‌కుమార్, శ్రీరామచంద్రమూర్తి, జిలానీ పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతంతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళా సంఘాలను బలోపేతం చేయటం ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ బి.ప్రియంవద అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని మెప్మా కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. మెప్మా సిఎంఎం భ్రమరాంబ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలకు సంబంధించి ఆమె సమీక్ష నిర్వహించారు. అలాగే ఎపి టిడ్కో గృహాలు, బిఎల్‌సి గృహాలు, పిఎం స్వానిధి రుణాల పురోగతిపై సమీక్షించారు.

'సికిల్ సెల్'ను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే...

ప్రజాశక్తి - కడియం

సికిల్ సెల్ ఎనీమియాను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం అని, వ్యాధిని ముందుగా గుర్తిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చునని కడియం సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ శివశంకర్ అన్నారు. మండల మహిళా సమాఖ్య భవనంలో సిహెచ్‌సి పరిధిలో గురువారం సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివశంకర్ మాట్లాడారు.కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సికిల్‌సెల్ వ్యాధి రాకుండా చూసుకోవచ్చన్నారు. వ్యాధి లక్షణాలకు కారణమైన అంశాలను గుర్తించకపోతే సంతానంలో పిల్లలకు వ్యాధి సంక్రమించడానికి అవకాశం ఉందన్నారు. సికిల్‌సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రక్త పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయించుకుని సకాలంలో వైద్యం పొందితే మరణం నుంచి బయట పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం బి.అప్పలకొండ, వైద్య ఆరోగ్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్చాలని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 6- 14 మధ్యస్థ వయస్సు గల పిల్లలు బడిలో మాత్రమే ఉండాలని అన్నారు. ఆ ఈడు పిల్లలు కర్మాగారాలు, షాపులు, ఇటుక బట్టీలలో పని చేస్తుంటే గుర్తించడానికి అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. ఇందుకోసం నేను బడికి పోతా అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, పార్థసా

మురారి ఉప సర్పంచ్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - గండేపల్లి

మురారి గ్రామ ఉపసర్పంచ్, యువ నాయకుడు జాస్తి వసంత్‌కు మురారి గ్రామ శెట్టిబలిజ సంఘ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఉప సర్పంచ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. గత ఎన్నికల్లో టిడిపి విజయానికి ఆయన చేసిన కృషి ఎంతో మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మురారి గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దె అబ్బన్న, సుంకవల్లి రాజు, మాజీ సర్పంచ్ ఉండవల్లి బుల్లియ, గురజాల వెంకన్న దొర, గ్రామ పెద్దలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌ని సత్కరిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

పవన్‌ను కలిసిన ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ను స్థానిక యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఆయనకు అందిం చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హోంమంత్రి అనిత, ఇతర పలువురు మంత్రులు, ఎంఎల్ఎలు రామకృష్ణారెడ్డి, బొలిశెట్టి శ్రీనివాస్, వరుపుల సత్యప్రభ, జనసేన నాయకులు నాగబాబులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా యానం లో నిర్మిస్తున్న మీసాల వెంకన్న గుడిని త్వరితగతిన పూర్తి చేసేలా ప్రభుత్వం సహకరించాలని కోరారు.

పవన్‌కు చిత్రపటాన్ని అందిస్తున్నఅశోక్

ఉచిత కంటి వైద్య శిబిరం

తాళ్లరేవు : క్రీమ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పిఠాపురం సిఎంసి కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్ర చికిత్స అవసరమైన 70 మందిని సిఎంసి ఆసుపత్రికి తరలించారు. ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని నిర్వాహకులు క్రీమ్ సేవా సంస్థ ప్రతినిధి, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ తెలిపారు. సంస్థ డైరెక్టర్ దొమ్మేటి వసంతరాయుడు శిబిరాన్ని పర్యవేక్షించారు. ప్రతీ సంవత్సరం ఇలా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి వృద్ధుల కంటి సమస్యలు పరిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులను పలువురు అభినందించారు.

అధిక దిగుబడిపై రైతులకు అవగాహన

జగ్గంపేట : రైతులందరూ ఎక్కడ విత్తనాలు సేకరించిన సరే విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని గ్రామ వ్యవసాయ సహాయకులు డి.రఘు సూచించారు. మండలంలోని గొల్లలగుంట గ్రామంలో గురువారం విత్తన శుద్ధి, ఆధిక దిగుబడిపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విత్తన శుద్ధి చేయకుండ నాటితే పంటకు తెగుళ్ల బారిన పడే అవకాశం ఉందన్నారు. సూడోమోనాస్ ద్వారా విత్తన శుద్ధి కేజీ విత్తనాలకి 8 నుండి10 గ్రాములు వాడుకోవాలని సూచించారు.

ఆదిత్యలో పాలిటెక్నిక్ తరగతులు ప్రారంభం

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య విద్య ప్రాంగణంలో గల ఆదిత్య గ్రూప్ ఆఫ్ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులు గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు తమ కర్తవ్యాన్ని, లక్ష్యాలను నిరంతరం గుర్తెరిగి మసులుకోవాలని అన్నారు. ఆదిత్యపై అపార నమ్మకంతో తమ విద్యా సంస్థలో విద్యార్థులను చేర్పించిన తల్లీదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఉన్నతికి ఆదిత్య యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. విద్యార్థి నియమావళి, ఆదిత్య నిబంధనలు, హాజరు, వారాంతపు, నెలవారీ పరీక్షల వివరాలను ప్రిన్సిపల్ ఎస్‌టివివిఎస్. కుమార్ వివరించారు. ఈ సమావేశంలో కళాశాల డీన్ ఎ.మాధవరావు, వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిపీజీఇసెట్‌లో విజెఎస్ విజయకేతనం

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక దివాన్ చెరువులోని విజెఎస్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కశాలలో నాలుగో సంవత్సరం బి.ఫార్మసీవిద్యార్థులు 60 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షకు హాజరైన వారిలో 63 మందికి 60 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 500 లోపు ర్యాంకులు 9 మంది, 1000 లోపు ర్యాంకులు 12 మంది, 2వేల లోపు ర్యాంకులు 15 మంది, 2,500 లోపు ర్యాంకులు 24 మంది సాధించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్యకు సంబంధించిన ప్రవేశ పరీక్షలకు కావాల్సిన శిక్షణను బి.ఫార్మసీ మొదటి సంవత్సరం నుంచే అందిస్తామన్నారు. అందువల్లనే మంచి ర్యాంకులను సాధిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ ఉన్నతమైన విద్యను అందించడంలో తమ అధ్యాపక బృందం ఎప్పుడూ కషి చేస్తుందన్నారు. పోటీ పరీక్షల్లో సాధిస్తున్న ర్యాంకులే దీనికి నిదర్శనమన్నారు. ఈ ఏడాది అర్హత పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల చైర్ పర్సన్ ఎన్.శకుంతల మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన,ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం ద్వారా తమ విద్యార్థులు ఇంతటి విజయాలను సాధిస్తున్నారన్నారు. పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, వాకలగరువు గ్రామానికి చెందిన కొంబత్తుల కుమారి, భర్త: దుర్గారావు పాస్‌పోర్టు కత్తర్ నుండి ఇండియా తిరిగి వస్తుండగా ఢిల్లీ విమానాశ్రయంలో పాస్‌పోర్టు నెం. X0626968, తేది. 08-06-2023వ తేదీన నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు తెలియజేయగలరు.

కొంబత్తుల కుమారి
భర్త: దుర్గారావు, బుల్లియ్య కాలనీ
వాకలగరువు గ్రామం, అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 7989425354

దస్తావేజు పోయినవి

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, వెంకటకృష్ణ రాయపురం గ్రామం, డో.నెం.3-278రు కాపురస్తులు దగ్గుమిల్లి గంగ అనే గంగబాబు గారి భార్య **దగ్గుమిల్లి ఈశ్వరి** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా ఆస్తికి సంబంధించి ది.05-12-2019 సం॥రం తేదీన కొటికలపూడి అనంతలక్ష్మి గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.**5410/2019**రు (SRO పెద్దాపురం)ను ది.10-06-2024 సం॥రం తేదీన బ్యాంకు లోను నిమిత్తం వెంకటకృష్ణరాయపురం నుండి పెద్దాపురం దర్గా సెంటర్ దగ్గరలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో సదరు దస్తావేజు పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

దగ్గుమిల్లి ఈశ్వరి
W/o. దగ్గుమిల్లి గంగ అనే గంగబాబు, డో.నెం.3-278,
వెంకటకృష్ణరాయపురం గ్రామం, సామర్లకోట మండలం,
కాకినాడ జిల్లా, సెల్: 93476885682

ప్రకటన

కీ॥శే॥ సానబోయిన మోహనరావు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం, డోర్ నెం. 5-23, కొప్పిగుంట, గెద్దనపల్లి, కాట్రేనికోన గ్రామ కాపురస్తుడు సానబోయిన మోహనరావు (లేటు), తండ్రి: సత్యనారాయణ (లేటు), భార్య: వరలక్ష్మి వ్రాయించి ఇచ్చిన ప్రకటన.
నా భర్త సానబోయిన మోహనరావు (లేటు), కాట్రేనికోన మండలం, కొప్పిగుంట, గెద్దనపల్లి పంచాయతి పరిధిలోని మా ఇంటి వద్ద ది. 18-03-2008 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: సానబోయిన వరలక్ష్మి
భర్త: మోహనరావు (లేటు)
కొప్పిగుంట, గెద్దనపల్లి, కాట్రేనికోన మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్: 9951816502

ఒరిజినల్ దస్తావేజులు పాయినవి

కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, పుల్లేటుకుర్రు పంచాయితీ, పుల్లేటుకుర్రు గ్రామం తాలుకులో గల R.S.No. 120/1 లో 193 చదరపు గజాల ఇంటి స్థలం యొక్క **లింక్ దస్తావేజు అనగా నెం. 2913/2013** గల దస్తావేజులు రాజమహేంద్రవరంలో కోటిపల్లి బస్టాండ్ సమీపంలో నా యొక్క దస్తావేజులును **తేది. 23-05-2024** న జిరాక్స్ తీసుకొనుటకు అక్కడ దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపు వద్దకు వెళ్లి నా స్థలం యొక్క డాకుమెంట్స్ జిరాక్స్ తీయించుకుని ఇంటికి వెళ్ళినాను. ఆ తరువాత ఇంటికి వెళ్లి చూడగా నా యొక్క స్థలం యొక్క లింక్ దస్తావేజు కనపడలేదు దానితో జిరాక్స్ షాప్ వద్ద నుండి వస్తువుండగా మార్గ మధ్యలో పడిపాయింది. సదరు జిరాక్స్ షాప్ వద్దకు వెళ్లి వెతికినాము అదేవిదంగా మార్గ మధ్యలో కూడా వెతికి చివరాకరకు మా ఇంటి దగ్గర కూడా వెతికినాను అంతట నేను వెళ్లి ఎక్కడ వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో నాకు తెలియజేయండి.

ఇట్లు: అజ్జరపు సత్యవతి
W/o. జేమ్స్, వయసు 48,
డోర్ నెంబర్ 86-26-14/1, వి.ఎల్.పురం,
రాజమహేంద్రవరం అర్బన్ మండలం
సెల్: 96664 05567

Before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, East Godavari at Kakinada
A.A.C.F. No. 33 of 2021
Between:
Sri Vijay Durga Chits Private Limited, Rajamahendravaram, rep. by its Foreman/ Managing Director, Pachipulusu Venkata Rama Rao, Rajamahendravaram ...*Disputant*
AND
Gokavarapu Ganga Bhavani & Others ...*Opponents*
Opp-3: Pothabathula Sai Vara Prasad, S/o. Bala Krishna Murthy, Hindu, aged 47 years, Employee, Field Operator, ONGC, Narsapuram, R/o. D.No. 12-6-14, Durga Center, Narsapuram, West Godavari District.
డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 3,01,437/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్ 3 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 28-06-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.
DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

Before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, East Godavari at Kakinada
A.A.C.F. No. 91 of 2022
Between:
Sri Vijay Durga Chits Private Limited, Rajamahendravaram, rep. by its Foreman/ Managing Director, Pachipulusu Venkata Rama Rao, Rajamahendravaram ...*Disputant*
AND
Thagaram Ramesh Babu & Others ...*Opponents*
Opp-2: Songa Jagadeshbabu, S/o. Chiranjeevi Rao, Hindu, aged 38 years, R/o. D.No. 10-127/1, MSR Colony, Kolamuru, Rajahmundry, E.G.Dist.,
Opp-3: Chalumarthi Chinnabai Reddy, S/o. Penta Reddy, Hindu, aged 55 years, R/o. Flat No. 303, Surya Apartments, Konthamuru, Rajahmundry, E.G.Dist.,
డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 2,73,945/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్స్ 2 మరియు 3 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 28-06-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.
DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

Before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator, East Godavari at Kakinada
A.A.C.F. No. 40 of 2022
Between:
Sri Vijay Durga Chits Private Limited, Rajamahendravaram, rep. by its Foreman/ Managing Director, Pachipulusu Venkata Rama Rao, Rajamahendravaram ...*Disputant*
AND
Polymnati Vamsi & Others ...*Opponents*
Opp-1: Polynati Vamsi, S/o. Simhachalam, Hindu, aged 29 years,Employee, R/o. D.No. 3-50, Vemagiri Gattu, Vemagiri, Kadiyam Mandal, East Godavari District.
Opp-2: Kusuma Suvarna Raju, S/o. Aijeka, Hindu, aged 58 years, Employee, R/o. D.No. 2-22, Cottonpeta, Dowlaiswaram, Rajamahendravaram Rural Mandal, East Godavari District.
డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం **రూ. 2,91,675/-లు** రాబట్టుకొనుటకు మీపై దాఖలు చేసిన పై డిస్ప్యూటెంట్‌లో అపోనెంట్స్ 1 మరియు 2 అయిన మీకు పైన తెలిపిన ఆఫీసు వారు పోస్టు ద్వారా పంపిన నోటీసులు మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున పైన తెలిపిన ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము ఈపేపరు ప్రకటన ద్వారా నోటీసు యివ్వటం జరిగినది. కావున మీరు **ది. 28-06-2024వ తేదీన ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలను తెలియచేయవలసి ఉన్నది. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానం చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.
DEPUTY REGISTRAR OF CHITS
Kakinada

జర్నలిజం పట్ల ఆసక్తి, సామాజికస్పృహ ఉన్నాయా?
విన్నదీ కన్నదీ పది మందితో పంచుకుందామనుకుంటున్నారా?
ప్రజాశక్తి
మీరు జర్నలిస్టు కాదలచుకున్నారా!
దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను
విలేకరులు కావలెను
రాజమండ్రి, రాజమండ్రి సిటీ, రాజమండ్రి క్రైం, రంగంపేట, అనపర్తి, రాయవరం, పి.గన్నవరం, రావులపాలెం, అల్లవరం, కోరుకొండ, మలికిపురం, సఖినేటిపల్లి, మండపేట, కె.గంగవరం, కాకినాడ సిటీ, కాకినాడ క్రైం, గొల్లప్రోలు, తుని, తుని రూరల్, తొండంగి, ప్రత్తిపాడు, మండపేట
విలేకర్లకు అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజం పట్ల ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
ఇంటర్వ్యూ జరుగు తేదీ: ది.22-06-2024 శనివారం ఉదయం 10 గంటలకు
::స్థలం:: ప్రజాశక్తి కార్యాలయం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, స్వరూప్‌నగర్ లాలాచెరువు, రాజమండ్రి
సంప్రదించాల్సిన నెంబర్లు 92918 01804, 94900 99169